క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న కామాక్షి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని సీడీపీవో హెచ్.కె.కామాక్షి కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో సారవకోట, జలుమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని, కేంద్రాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రీ స్కూల్‌కి వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధకనబర్చాలన్నారు. సూపర్‌వైజర్లు సుజాత, సీతారత్నం, పద్మ, సునీత, సుమలత ఉన్నారు.

19న ఏకలవ్యలో మిగులు సీట్లకు కౌన్సెలింగ్



ఎం.రాధాకృష్ణ, ప్రిన్సిపాల్

పాతపట్నం: జిల్లాలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్, ఆరు, ఏడో తరగతిలో మిగులుసీట్ల భర్తీ కోసం ఈ నెల 19వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. భామిని (కొత్తూరు), మెళియాపుట్టి (పాతపట్నం) ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో చేరేందుకు ఈ నెల 18వ తేదీ ఉదయం పది గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి 19వ తేదీన ఉదయం 10.30 గంటలకు కొత్తూరులో నడుపుతున్న భామిని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నామన్నారు.

పశుగ్రాసం పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి



పశుగ్రాస క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పాతపట్నం: పశుగ్రాసాల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పాతపట్నం పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణకరరావు అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా దేవదల గ్రామంలో పశుగ్రాస క్షేత్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశుగ్రాసం వలన పశువులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే గ్రాసం పంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పాడి పరిశ్రమలో తప్పనిసరిగా పశుగ్రాసాల సాగు చేయాలన్నారు. పశువైద్యాధికారి కె.మౌనిక, నిరంజన్, విజయ్‌కుమార్, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలపై ప్రచారం



సారవకోటలో కరపత్రాలు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

సారవకోట: వచ్చే నెల 20వ తేదీన నాయీ బ్రాహ్మణులలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు పురస్కారాలను అందజేయనున్నారు. దీంతో ప్రతిభా పురస్కారాలపై మండలంలోని గ్రామాల్లో జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం తరపున శుక్రవారం ప్రచారం నిర్వహించారు. విశ్రాంతి వైద్యులు రాళ్లపేట అరవింద్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు, పలు వృత్తి విద్యా కోర్సులలో ప్రతిభ కనబర్చిన వారికి వచ్చే నెల 20న శ్రీకాకుళంలో ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నారు. దీని కోసం సారవకోట, బుడితి గ్రామాలలో పలువురు శుక్రవారం పర్యటించి కరపత్రాలు అందజేశారు.

మొక్కలను సంరక్షించాలి



మొక్క నాటుతున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: నాటిన ప్రతి మొక్కను బతికించుకుందామని మహిళా సమైఖ్య ఏపీఎం ఎస్.రవిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య కార్యాలయం ప్రాంగణంలో పలు రకాల మొక్కలను శుక్రవారం నాటారు. వీటిని సంరక్షించి పెద్దవి చేసే బాధ్యత కార్యాలయం ఉద్యోగులు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు బంగారు సంతోషి సంస్థల సభ్యుడు వైశ్యరాజు పాండురంగనాథ రాజు, సీసీ విజయలక్ష్మి ఉన్నారు.


● అమ్మవారికి పూజలు



ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగం ఆలయంలో ఆషాఢ మాస శుక్రవారం సందర్భంగా వారాహి అమ్మవారికి అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకమ పూజలు, అర్చనలు, దర్శనాలు నిర్వహించి వారాహి అష్టోత్తర శతనామావళితో పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. -జలుమూరు

● పరశురామ అవతారంలో..

లక్ష్మీనర్సుపేట గ్రామంలో కొలువైన జగన్నాథస్వామి శుక్రవారం పరశురామ అవతారంలో దర్శనమిచ్చి భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. రథయాత్ర అనంతరం గుండిచా మందిరంలో ఉన్న జగన్నాథుడు దశ అవతారాల్లో భక్తులకు దర్శనం ఇస్తారని అర్చకులు వినోద్ కుమార్ పత్రి తెలిపారు. ఇందులో భాగంగానే పరశురామ అవతారంలో దర్శనమిచ్చినట్టు పేర్కొన్నారు. -ఎల్.ఎన్.పేట



● ప్రిన్సిపాల్‌కు సత్కారం



కొల్లివలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపాల్‌గా నూక రామకృష్ణ ఐదేళ్లు పని చేసి అనకాపల్లి జిల్లా సబ్బవరం గురుకులం ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు. ఈయన్ని గురుకులం సిబ్బంది శుక్రవారం దుశ్శాలువతో సత్కరించి గౌరవించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొల్లివలస గురుకులం ప్రిన్సిపాల్ దువ్వాడ దేవేందరరావు, డీసీవో బాలాజీ నాయక్, పాలకొండ గురుకులం ప్రిన్సిపాల్ పేడాడ శ్రీనివాసరావు ఉన్నారు. -బూర్జ

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



ఆమదాలవలస: అవగాహన ర్యాలీలో విద్యార్థులు, వైద్య సిబ్బంది

ఆమదాలవలస: ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మోణింగివారి వీధి అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ డి.సురేష్ సూచించారు. శుక్రవారం ఫ్రైడే-డ్రై డే సందర్భంగా డయేరియా, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కృష్ణాపురం, మార్కెట్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధుల బారినపడకుండా ఉంటామన్నారు. ఎవరికైనా విరోచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అర్బన్ హెల్త్ సెంటర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశ వర్కర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని.. ఆ ద్రావణాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రవి, హెచ్‌వీ భూలక్ష్మి, ఫార్మసిస్ట్ చింతాడ వరుణ్ కుమార్ డీఈవో హేమంత్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎ.రాములు, పి.మోహనరావు, పి.ఎస్.ఆర్ నాయుడు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొర్లకోటలో..

కొర్లకోట గ్రామంలో కూడా పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని సర్పంచ్ సనపల అన్నపూర్ణమ్మ అన్నారు. పంచాయతీ ప్రత్యేకాధికారి, వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు పరిశుభ్రతపై



పాతపట్నం: గ్రామస్తులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో రామకృష్ణరాజు

మహిళలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, స్థానిక నాయకుడు సనపల అప్పలనాయుడు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ సూరపు నాయుడు, పంచాయతీ కార్యదర్శి సాగర్‌తో పాటు గ్రామపెద్దలు, సచివాలయ, వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తూరు: కొత్తూరు మండలంలోని 27 గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో త్రివిక్రమరావుతో పాటు గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

హిరమండలం: పరిసరాల పరిశుభ్రత పాటించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు అనుసాయ, మధుబాలలు అన్నారు. మేజర్ పంచాయతీ హిరమండలంలోని చిన్నకోరాడ, పెద్దకోరాడలో పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల ఆవరణలో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పాతపట్నం: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కె.రామకృష్ణరాజు అన్నారు. సరాలి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. డయేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు ప్రజలు పాటించాలన్నారు. నీరు నల్వ ఉండకూడదని, కొబ్బరి బొండాలలో దోమలు ఉంటే విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. నాయకులు నారాయణరావు, అంగన్‌వాడీ కార్యకర్త రాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



హిరమండలం: పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



ఆమదాలవలస: కొర్లకోటలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



కొత్తూరు: మహార్తాపురంలో బోరుకలు పెట్టిన టైరులో నీటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో త్రివిక్రమరావు

ట్రిపుల్ ఐటీకి పలువురు ఎంపిక



దువ్వారపు పవిత్ర | గుమ్మడి యశస్విని | టి.వెంకటప్పారావు | సీహెచ్ చంద్రశేఖర్ | ఎం.రఘురాం



బుయ్యాల నీలిమ | బి. సాయి చరణ్ | దిండిమ ప్రియదర్శిని | యజ్జల జ్యోష్ణ | కుంచాల కౌముది రంజిత | కిల్లారి దీప్షికశ్రీ

బూర్జ: మండలంలోని ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. దువ్వారపు పవిత్ర, గుమ్మడి యశస్విని, సీహెచ్ చంద్రశేఖర్, ఎం.రఘురాం, టి.వెంకటప్పారావు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరిని ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కొత్తూరు మండలం నుంచి ఆరుగురు..

కొత్తూరు: కొత్తూరు మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల నుంచి ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బుయ్యాల నీలమ, నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బి.సాయిచరణ్, దిండిమ ప్రియదర్శిని, యజ్జల జ్యోష్ణ, నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కుంచాల కౌముది రంజిత, కడుము జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కిల్లారి దీప్షికశ్రీలు ఎంపికైన వారిలో ఉన్నారు. మెట్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడంతో వారిని హెచ్ఎం డీఎల్ నరసింహం అభినందించారు.

సాగుహక్కు పత్రాలు కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఏడీ రాజగోపాలరావు

హిరమండలం: కౌలు రైతులందరూ విధిగా సాగు హక్కు పత్రాలు కలిగిఉండాలని కొత్తూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి.రాజగోపాలరావు అన్నారు. మర్రిగూడ రైతుసేవా కేంద్రంలో శుక్రవారం కౌలు రైతుల గుర్తింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌలు రైతులందరికీ వీఆర్వోల ద్వారా గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. పాతవారు సీసీఆర్‌సీ పత్రాలను రెన్యువల్ చేసుకోవాలని, కొత్తవారికి అర్హత బట్టి మంజూరు చేస్తామన్నారు. ఈ పత్రాలతో భూ యజమానులకు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు. కౌలురైతులు ముందుగా తమపేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. తొమ్మిది నెలలపాటు ఈ గుర్తింపు కార్డులు వినియోగించుకోవచ్చునన్నారు. అనంతరం కౌలురైతులకు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి బి.సంధ్య, సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లింపుపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న అధ్యాపకులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈస్టన్ పవర్ యాప్‌లో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై వినియోగదారులకు అవగాహన కలిగించి శభాష్ అనిపించుకున్నారు. కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ వారి సౌజన్యంతో విద్యార్థులు పట్టణంలోని పలు వీధుల్లో శుక్రవారం పర్యటించి విద్యుత్ వినియోగదారులకు యాప్‌లో బిల్లు చెల్లింపుల తీరును వివరించారు. ఇప్పటి వరకూ బిల్లు చెల్లింపు ఫోన్‌పే లో అయ్యేవి. ఈ నెల నుంచి ఈస్టన్ పవర్ యాప్‌లోనే చెల్లించాలని విద్యుత్ శాఖ ఆదేశించిన విషయం విదితమే. దీంతో విద్యుత్ వినియోగదారులు ఆ యాప్ డౌన్ లోడ్ చేసుకోలేక, ఫోన్‌పేలో బిల్లులు చెల్లింపు కాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ దశలో డిగ్రీ కళాశాల విద్యార్థులు చేపట్టిన సేవా కార్యక్రమం ఆకట్టుకుంది. వినియోగదారుల మొబైల్‌ల్లో యాప్ డౌన్‌లోడ్ చేసి విద్యుత్ బిల్లు చెల్లింపు విధానాన్ని తెలియచేశారు. అంతకుముందు కళాశాలలో ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ పి.లత, శాంతిహేమ్ తదితరులు విద్యార్థులకు విద్యుత్ బిల్లుల చెల్లింపు విధానంపై ప్రత్యేక అవగాహన కలిగించారు.

హెల్మెట్ వినియోగంతో ప్రాణాలకు రక్షణ

● సీఐ ప్రసాదరావు



మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు



పాతపట్నం: మాట్లాడుతున్న జడ్జి తేజచక్రవర్తి మల్ల

నరసన్నపేట: రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువమంది తలకు బలమైన గాయాలు కావడంతోనే ప్రాణాలు కోల్పోతున్నాయని నరసన్నపేట సీఐ బి.ప్రసాదరావు అన్నారు. హెల్మెట్‌ను వినియోగించడం ద్వారా ప్రాణాలకు రక్షణగా ఉంటుందన్నారు. స్థానిక కోర్టు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వద్ద హెల్మెట్ వినియోగంపై స్థానికులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్‌ను విధిగా పెట్టుకోవాలన్నారు. ఇకపై హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే భారీగా జరిమానా విధిస్తామన్నారు. ఎస్ఐ అశోక్‌బాబు పాల్గొన్నారు.

హెల్మెట్ విధిగా వాడాలి

పాతపట్నం: వాహనదారులు విధిగా హెల్మెట్ వాడాలని పాతపట్నం కోర్టు ఇన్‌చార్జి, టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్ఆర్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కలిగే ప్రమాదాలపై పాతపట్నం సబ్ జైల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ డిగ్రీ కళాశాల, మహేంద్ర డిగ్రీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ప్రయాణాలు సాగించి ప్రమాదాలకు గురైన వారిలో అత్యధికంగా యువతే ఉంటున్నారన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, ఎం.రమణ, ఎస్ఐ మహమ్మద్ యాసీన్, ప్రిన్సిపాళ్లు శ్రీరాములు, చక్రపతి, హేమసుదరరావు, శ్రీనివాసరావులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 117 రద్దు చేయాలి



మాట్లాడుతున్న మధన్‌మోహన్

హిరమండలం: జీవో నంబర్ 117 రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మధన్‌మోహన్ రావు కోరారు. ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అవలంగి, తంప, హిరమండలం, కేజీబీవీ, గొట్టా తదితర పాఠశాలలోని ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెడ్పీ, ఏపీజీఎల్ఐ వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను, జీవో నంబర్ 117 రద్దు అంశాలపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.సింహాచలం, ఎం.వేణు, సభ్యులు గోపాలరావు, రమేష్, చక్రధర్ ఉన్నారు.

నవరత్నాల లోగో తొలగింపు!




నవరత్నాల లోగోను తొలగించిన దృశ్యం

బూర్జ: తోటవాడ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం పైన ఉన్న నవరత్నాల లోగోను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించినట్లు స్థానికులు శుక్రవారం తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విధిగా నాలా పన్ను వసూలు

● టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్



పనులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

మెళియాపుట్టి: నాలా పన్నును విధిగా వసూలు చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలోని వసుంధర గ్రామంలో పలు లేఅవుట్లలో నాలా కన్వెన్సన్ పనులను శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేఅవుట్లు ఉండాలని, అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ల యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు తహసీల్దార్ జానకమ్మ, ఆర్ఐ వైకుంఠరావు, సర్వేయర్, చలపతిరావు, వీఆర్వో రమణ ఉన్నారు.

ఇసుక ర్యాంపుల వద్ద ట్రెంచ్‌లు



వెంకటాపురం వద్ద ట్రెంచ్ తవ్విస్తున్న దృశ్యం

నరసన్నపేట: మండలంలో వంశధార నదికి ఆనుకొని ఉన్న ఇసుక ర్యాంపులకు ట్రాక్టర్లు దిగకుండా ఉండేందుకు వీలుగా ట్రెంచ్‌లు తవ్వించినట్లు తహసీల్దార్ కనకారావు శుక్రవారం తెలిపారు. వెంకటాపురం, ఉలకలాం, బుచ్చిపేట, చేనులవలస, మడపాం, గోపాలపెంటల్లో ట్రెంచ్‌లు తవ్వించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ చర్యలు చేపట్టామని ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షిప్తంగా..

మహిళలకు కుట్టుమిషన్‌పై ఉచిత శిక్షణ



కుట్టు శిక్షణలో మహిళలు

పాతపట్నం: పాతపట్నం శ్రీసత్యసాయి సేవా సమితిలో జిల్లా శ్రీసత్య సేవా సంస్థలు, జిల్లా నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ విషయాన్ని సేవా సమితి పాతపట్నం ప్రతినిధులు లింగరాజు, శ్రీనివాసరావు తెలిపారు. మొదటి విడతలో 20 మందికి శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఊరటనిచ్చిన వర్షం



కోమర్తి వద్ద పొలాల్లో చేరిన వర్షం నీరు

నరసన్నపేట: మండల వ్యాప్తంగా శుక్రవారం కురిసిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరి వెద పొలాలకు, నారు మడులకు ఈ వర్షం చాలా అనుకూలమని రైతులు అంటున్నారు. నరసన్నపేటతో పాటు పరిసర గ్రామాలన్నింటిలో వర్షం కురిసింది. లోతట్టు పొలాల్లో నీరు చేరింది. పొలాలను దమ్ము చేయడానికి ఈ వర్షం అనుకూలమని వ్యవసాయాధికారి కె.సునీత అన్నారు.

పాఠశాల పరిశీలన

కొత్తూరు: పాఠశాలల్లో ప్రతి మంగళవారం శానిటేషన్, ప్రతి శుక్రవారం ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంఈవోలు గోవిందరావు, శ్రీనివాసరావులు అన్నారు. కల్లెమ్మ ఎంపీపీ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో నీటి వనరులు, కాలువలు, మరుగుదొడ్లను శుభ్ర పరుచుకోవాలని సూచించారు. శానిటేషన్ లోపిస్తే సంభవించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి ఎంఆర్‌సీ సిబ్బంది సంతోషి ఉన్నారు.

ముఖలింగేశ్వరుని సేవలో అడిషనల్ ఎస్పీ

జలుమూరు: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుని అడిషనల్ ఎస్పీ జి.ప్రేమ కాజల్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆమెతో ఏకవార అభిషేకాలు, అర్చనలు చేయించి వారాహి అమ్మవారికి కుంకమ పూజలు చేశారు. అనంతరం ఆలయ చరిత్ర, శిల్ప సంపద గురించి వివరించి స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

నరుబుజ్జిలి: ప్రజలు ఆరోగ్యసూత్రాలు తప్పకుండా పాటించాలని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చింతాడ మణికుమార్, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏఎన్ఎం అరుణ, ఆశవర్కర్లు భవాని, రూప, అంగన్‌వాడీ కార్యకర్తలు గజలక్ష్మి ఉన్నారు.

ఎరువులు పంపిణీ

కొత్తూరు: మండలంలోని లబ్బ రైతు సేవా కేంద్రంలో శుక్రువారం రైతులకు ఎరువులను సబ్సిడీ విధానంలో పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొయిలాపు సంజీవరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, నాగభూషణ, పాలక రామోహనరావు, పి.మోహనరావు, కమలాకరరావు, మురపాక శంకరరావు, వావిలపల్లి వెంకటరావు ఉన్నారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలి



కంబకాయలో స్థానికులకు సూచనలు చేస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

నరసన్నపేట: పారిశుద్ధ్యంపై ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా కరగాం, కంబకాయతో పాటు నరసన్నపేట పర్యటించారు. గ్రామాల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్య, సచివాలయ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

వడినవలసలో కుళాయిల ఏర్పాటు



కుళాయిలు ఏర్పాటు చేసిన దృశ్యం

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామంలోని వడ్డినవలస కాలనీలో మండల పరిషత్ నిధులు సుమారు రూ. మూడు లక్షలు వెచ్చించి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. కాలనీకి సమీపంలో ట్యాంకు ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిల సౌకర్యం కల్పిస్తున్నారు. ఇక్కడ మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా నిధులు మంజూరు చేసి పనులు చేయిస్తున్నారు.